01ATP14FF_01ATP14FF.qxd 14-11-2022 PM 11:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 15 నవంబర్ 2022 పేజీలు : 04

# పిటీషనర్‌ను సంప్రదించడం తప్పనిసరి



సమస్యలను వింటున్న కలెక్టర్ నాగలక్ష్మి



సమస్యలను తెలుసుకుంటున్న జెసి కేతన్‌గార్గ్

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 14 ప్రభాతవార్త**

స్పందన అర్జీలకు సమాధానాలు ఇచ్చే ముందు పిటీషనర్‌ను సంప్రదించడం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. పిటీషనర్‌ను సంప్రదించినట్లుగా ఫోటోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి అర్జీకి నిర్ణీత సమయంలోగా నాణ్యమైన పరిష్కారాలు చూపాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్‌లు నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 360 అర్జీలు అందాయి. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. అప్‌లోడ్ చేస్తున్న ఫోటోల్లో నాణ్యత మెరుగుపడాల్సి ఉందన్నారు. అధికారులు చూపే ప్రతి పరిష్కారాన్ని పర్యవేక్షణ చేసే దిశగా జిల్లా అధికార యంత్రంగం అడుగులు వేస్తోందన్నారు. ఇప్పటికే అక్కడక్కడ సమాధానాలను పరీక్షించేందుకు కమిటీ ఏర్పాటు చేశామన్నారు. మొక్కుబడిగా, తప్పుల తడకలతో సమాధానాలు ఇచ్చే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, ఆర్డిఓ మధుసూధన్, డీఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, ఆన్‌సెట్ సీఈఓ కేశవనాయుడు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిజేఆర్ సేవా కార్యక్రమాలు అమోఘం

- టైలరింగ్ శిక్షణా కేంద్రానికి నిప్పంటించటం పాశవిక చర్య
- వ్యాల్లీ గ్రీన్ గారెంట్ టైలరింగ్ సెంటర్‌ను పరిశీలించిన కాలవ శ్రీనివాసులు



అగ్నికి ఆహుతైన కుట్టుమిషన్‌ను కాలువకు చూపిస్తున్న పిజేఆర్



టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతున్న కాలవ

**పామిడి, నవంబర్ 14 ప్రభాతవార్త**

నిరుపదల అభ్యున్నతి కోసం రాజకీయ, కుల, మతాలకు అతీతంగా పిజేఆర్ ట్రస్టు ద్వార పెరుమాళ్ళ జీవానందరెడ్డి చేపడుతున్న సామాజికసేవా కార్యక్రమాలు అమెఘమని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. గత శుక్రవారం అగ్ని ప్రమాదానికి గురైన గజరాంపల్లి వా ్యల్లీ గ్రీన్ గార్మెంట్ టైలరింగ్ సెంటర్‌ను సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు పరిశీలించారు. సంఘటన ఎలా జరిగింది.. ఎంతమేర నష్టం వాటిల్లిందని కాలువ శ్రీనివాసులు పెరుమాళ్ళ జీవానందరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. టైలరింగ్ శిక్షణా కేంద్రానికి దుండగులు నిప్పంటించటం పాశవిక చర్యగా అభివర్ణించారు. ఉపాధి లేక వలసలు వెళ్తున్న నేపద్యంలో నిరుపేదలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి తన సతీమణి పెరుమాళ్ళ మమతారెడ్డి నిర్వాహకురాలిగా ఇక్కడ వ్యాల్లీ గ్రీన్ గార్మెంట్‌ను నిర్మిస్తూ మహిళలు ఆర్ధికాభివృద్ధి సాదించేందుకు వారందరికీ టైలరింగ్ శిక్షణ ఇవ్వటానికి లైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పటం అభినందనీయం అన్నారు. మహిళల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా టైలరింగ్ శిక్షణా కేంద్రానికి నిప్పటించటం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. సేవకు ప్రతిరూపమైన పెరుమాళ్ళ జీవానందరెడ్డికి ప్రజాస్వామ్య వాధులంతా అండగా నిలువాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ప్రజాస్వామ్య వ్యవస్థ మంటగలిసిపోయిందని శాంతిభద్రతలను పరిరక్షిస్తూ చట్టాలను కాపాడాల్సిన పోలీసు వ్యవస్థ జరిగిన సంఘనపై నిస్పక్ష్యపాతంగా విచారణ జరిపి దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిజానిజాలను ప్రజలకు తెలియజేసి మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. అనంతరం టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలతో కాలువ శ్రీనివాసులు కొద్దిసేపు చర్చించారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరీ, పామిడి మండల కన్వీనర్ ముసలిరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, పామిడి నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌పీర, మాజీ ఎంపిటీసీ సభ్యులు జయకుమార్, జింకల సంజీవకుమార్, నాయకులు పాళ్యం నారాయణస్వామి, మారుతీరెడ్డి, రామలింగారెడ్డి, కత్రిమల మల్లయ్య, శ్రీరాములు, సంజీవరాయుడు, లక్ష్మీకాంతరెడ్డి, సుంకప్ప, పిజేఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్లు దేశానికే ఆదర్శం

- చంద్రబాబుకు మేలు చేయాలన్నదే పవన్ కళ్యాణ్ తాపత్రయం : అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం సిటీ, నవంబర్ 14 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఇళ్లు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 9వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ దేవితో కలిసి సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అమలు అవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈసందర్బంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పేదలందరికీ సొంతింటికళ నెరవేర్చాలన్న లక్ష్యంతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా 30 లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌ఆెడ్డి శ్రీకారంచుట్టారన్నారు. గతంలో ప్రబుత్వాలు కేవలం ఇళ్ల నిర్మాణానికి మాత్రమే సాయం చేసేవారని, నేడు ముఖ్యమంత్రి జగనన్నకాలనీల ద్వారా ఇంటి స్థలాలు ఇవ్వడంతోపాటు ఇళ్లనిర్మాణం చేపట్టి తాగునీరు, విద్యుత్ వంటి అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తూ నూతనంగా ఊళ్లనే నిర్మిస్తున్నారన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న భావనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తుంటే చంద్రబాబుకు మేలు చేసేలా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని విమర్శించారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబుతో కలిసి ఎన్నికలకు వెళ్లి పవన్ కళ్యాణ్ ప్రజలకు మేలు జరగకుంటే ప్రశ్నిస్తానని, ఏ ఒక్క హామీని అమలు చేయని చంద్రబాబునాయుడుని ఎందుకు ప్రశ్నించ లేక పోయారని ఆయన విమర్శించారు. కేవలం ప్రభుత్వంపై బురద జల్లేందుకే పవన్ కళ్యాణ్ తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసిన ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్‌నేతలు అనంత చంద్రారెడ్డి, నార్పల సత్యనారాయణరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, మైనార్టీ నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, మహిళా నేతలు శ్రీదేవి, కృష్ణవేణి, భారతి, నాయకులు గంగాధర్, కాగజ్‌ఘర్ రిజ్వాన్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, రామయ్య, కార్పోరేటర్లు సంపంగి రామాంజినేయులు, లీలావతి, గౌరి, రాధయాదవ్, సుజాత, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదు

-శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



స్పందన అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్

**శ్రీసత్యసాయి జిల్లా నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్పందన ఫిర్యాదు దారుల అర్జీల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం జాప్యం తగదని సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ సూచించారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజల నుండి 152 అర్జీలను కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ బాగ్యరేఖ వివిధ శాఖల అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయా మండలాల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, గ్రీవెన్స్ అర్జీలు రీ ఓపెన్ క్యాటరిగిలో రాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు.

**ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తీ చేయండి**

జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్ తదితర వాటిని రానున్న నవంబర్ మాసానికి పూర్తీ చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహజంచాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఉపాధి హామీ పథకం నందు గ్రామీన ప్రాంతాలలోని నిరుపేదలుకు 82 లక్షల పనిదినాలు కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని, ఇప్పటి వరకు మనం 59.21 లక్షల పనిదినాలను కల్పించినట్లు తెలిపారు. మిగిలిన 22.70 లక్షల పనిదినాలను నవంబర్ 30వ తేది లోగా గ్రామీణ ప్రాంతాలలోని వేతనదారులకు పనులు కల్పించాలని, ఎంపిడి, ఎంపిడిఓలను ఆదేశించారు.

**గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయండి**

పేదల సొంతింటి కల నెరవేర్చినప్పుడు వారి కళ్ళలో ఆనందం మనం చూపించిన ప్రేమ ఎంతో సంతృప్తి నిస్తాయని, ఇటువంటి బృహత్తర కార్యక్రమాలలో అలసత్వం వహించకుండా గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనేక మున్సిపాలిటీల్లో బిలో బేస్మెంట్ లెవల్‌లో ఉన్న వాటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, బేస్మెంట్ స్థాయిలో ఉన్న వాటిని రూఫ్ లెవల్‌కు, రూఫ్‌లెవన్‌లో ఉన్న వాటిని ఫినిషింగ్ స్థాయికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా నిర్దేశించిన లక్ష్యాలను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

# సమగ్రశిక్ష ఖాళీ పోస్టులకు తీవ్ర పోటీ...!

- అనంతలో 72, శ్రీ సత్యసాయి జిల్లాలో 80 దరఖాస్తులు
- పోస్టుల భర్తీపై స్పష్టత కరువు - దిక్కుతోచని స్థితిలో జిల్లా ఉన్నతాధికారులు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త**

సమగ్రశిక్ష ఖాళీ పోస్టులకు తీవ్ర పోటీ నెలకొంది. అనంతలో 4 పోస్టులకు 72 దరఖాస్తులు, శ్రీ సత్యసాయి జిల్లాలో 9 పోస్టులకు 80 దరఖాస్తులు రావడం గమనార్హం. అనంతపురం జిల్లాలో అసిస్టెంట్ సిఎంవో, అసిస్టెంట్ ఏఎంవో, అసిస్టెంట్ అలెస్కో, ఏపీవో పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ పోస్టులకు 32 మంది 72 దరఖాస్తులు చేసుకున్నారు. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లాలో అలెస్కో, ప్లానింగ్ కోఆర్డినేటర్, ఐఈడీ కోఆర్డినేటర్, రెండు ఏఎస్‌వో, ఒక ఏపీవో, అసిస్టెంట్ ఏఎంవో (జనరల్), అసిస్టెంట్ ఏఎంవో (ఉర్దూ), అసిస్టెంట్ జీసీడీవో, అసిస్టెంట్ ఐఈడీ కోఆర్డినేటర్ పోస్టులు ఖాళీగా వుంటే అందులో ప్లానింగ్ కోఆర్డినేటర్ పోస్టు మినహా మిగిలిన 9 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్‌ను విడుదల చేయడం జరిగింది. దరఖాస్తులకు ఈనెల 14వ తేదీ వరకు గడువు ఇచ్చారు. ఆ గడువు నాటికి మొత్తం 80 దరఖాస్తులు వచ్చాయి. దీనిని బట్టి చూస్తే ఆ ఖాళీ పోస్టులకు ఎంత తీవ్ర పోటీ ఉందో అన్నది స్పష్టంగా అర్థం అవుతోంది.





అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం

**పోస్టుల భర్తీపై స్పష్టత కరువు:**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాజాగా ఏర్పడిన ఖాళీల భర్తీపై జిల్లా అధికారులకు స్పష్టత కరువైంది. రెండు జిల్లాలోనూ నోటిఫికేషన్లు ఇచ్చే సమయంలో సమగ్రశిక్ష రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు రాలేదు. దీంతో అనంతపురం జిల్లాలోని ఖాళీ పోస్టులకు శ్రీ సత్యసాయి జిల్లా నుంచి పలువురు ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల గడువు ముగిసిన తర్వాత ఏ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు-హెచ్‌ఎంలు, ఎంఈవోలు ఆ జిల్లాలోనే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి జిల్లా అధికారులకు ఉత్తర్వులు వచ్చాయి. అదే రోజు సాయంత్రం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాత్రం అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న టీచర్లు, హెచ్‌ఎంలు, ఎంఈవోలు శ్రీ సత్యసాయి జిల్లాలోని ఖాళీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవచ్చునని, శ్రీ సత్యసాయి జిల్లాలో పనిచేస్తున్న టీచర్లు మాత్రం అనంతపురం జిల్లాలోని ఖాళీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోకూడదని రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులకు మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా జిల్లా అధికారులకు ఏ విధంగా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నది స్పష్టత లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. అయితే ఈ పోస్టుల భర్తీపై జిల్లా ఉన్నతాధికారులు మరొక సారి రాష్ట్ర ఉన్నతాధికారులతో స్పష్టంగా తెలుసుకొని ఆ విధంగా ముందుకువెళ్ళనున్నట్లు సమాచారం. అయితే ఈ పోస్టుల భర్తీపై ఉన్నతాధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

# సంక్షేమం పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది..!

-రైతులకు బాసటగా నిలిచి భరోసా కల్పించడంలో విఫలం -ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్



ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు స్వాగతం పలుకుతున్న వెంకటాంపల్లి తండా ప్రజలు



ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త**

సంక్షేమం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటోందని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ విమర్శించారు. ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి, పెద్ద, చిన్న తండాల్లో సోమవారం మధ్యాన్నం ఆయన 'బాదుడే బాదుడు' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామానికి చేరుకోగానే టీడీపీ శ్రేణులు, అభిమానులు పూలజల్లులు కురిపిస్తూ బాణాసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలను పలుకరించి వారి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యవసర ధరలు చుక్కలనంటుతున్నాయని ప్రజలపై పెనుభారంపడి సతమతమవుతున్నారన్నారు. దినసరి కూలీల ఆదాయం పెరుగకపోగా ఖర్చులు మాత్రం రెట్టింపు అయ్యాయని మండిపడ్డారు. రైతులు సాగు చేసి పంటలు పకృతి వైపరిత్యాలు, ప్రభుత్వ తప్పిదాల కారణంగా చేతికందకుండా పోగా నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులకు బాసటగా నిలిచి భరోసా కల్పించలేకపోతోందన్నారు. గ్రామాల్లో సమస్యలు వెక్కిరిస్తున్నాయని గడిచిన మూడేళ్లలో గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వెంకటాంపల్లి, పెద్ద, చిన్న తండాల్లో వైసీపీ ప్రభుత్వం జరిగిన అభివృద్ధి కానరావడంలేదన్నారు. కనీసం అంగన్‌వాడీ సెంటర్‌లో తాగునీటి సమస్య సైతం పరిష్కరించలేకపోవడం దారుణమన్నారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నూతేటి వెంకటేశ్వర్లు, నాయకులు డాక్టర్ నాగభూషణం, ఎస్.కె.కేశవనాయక్, తులసీదాస్‌నాయక్, నాగేంద్ర, దస్తగిరి, సుధాకర్, ఎర్రిస్వామి, టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జగన్



**కదిరి, నవంబర్ 14, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి గడపగడపకు మనప్రభుత్వం లాంటి వినూత్న కార్యక్రమాన్ని ప్రజల ముంగిటకు తీసుకు వచ్చాడని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగం గా సోమవారం కదిరి మండలంలోని ముత్యాలచెరువు గ్రామ సచివా లయ పరిధిలోని యాకాలచెరువుపల్లి, వరిగిరెడ్డిపల్లి, గొల్లోలచెరువు గ్రామాల్లో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి గడప ను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలు సుకున్నారు. మంజునాథ్ అనే లబ్ధిదారునికి సదరన్ సర్టిఫి కెట్ వచ్చి మరలా దాన్ని రద్దు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసు కురాగా మళ్లీ దరఖాస్తు చేసి తనను కలవాలని ఎమ్మెల్యే సూచించారు. యాకా లచెరువుపల్లి నుండి ముత్యాలచెరువుకు పిమ్మట వై కొత్తపల్లి నుండి యను మలపల్లి వరకూ గ్రావెల్ రోడ్డు వేయించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరగా ఏపిడితో మా ట్లాడి ఉపాధి హామీ పథకం కింద రోడ్డు వేయించాలని ఆదేశించారు.

04ATP14_04ATP14.qxd 14-11-2022 PM 11:08 Page 1



# నేటి బాలలే రేపటి పౌరులు - పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం



వేడుకల్లో సాయి విజ్ఞాన్ విద్యార్థులు



విద్యార్థులతో ఏజిఎం సుబ్బారెడ్డి



వివిధ వేషధారణలో మాంటిస్సోరి విద్యార్థులు



నెహ్రు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఏజిఎం సుబ్బారెడ్డి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

నగరంలో మూడవ రోడ్డులోని సాయి విజ్ఞాన్ పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్ బాబు, ఎం.పి.శ్రీనివాసులు, హెచ్ ఎం జి.లావణ్య ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. బాలల దినోత్సవం అంటే దేశం కోసం తన ప్రాణా లను లెక్క చేయకుండా స్వాతంత్ర్యం కోసం పోరాడి తన ప్రాణాలను అర్పించిన పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన రోజులు బాలల దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు.,

**శ్రీ చైతన్య పాఠశాలలో :** నగరంలో రుద్రంపేట బైపాస్‌లోని శ్రీచైతన్య పాఠశాల ఏటిపి పదో బ్రాంచ్‌లో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజిఎం సుబ్బారెడ్డి హాజరై మాట్లాడుతూ...జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా బాలల హక్కులు, విద్య, పిల్లల సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి భారతదేశం అంతటా బాలల దినోత్సవాన్ని ఒక పండుగలాగా జరుపుకుంటారని, నెహ్రూ పిల్లల పట్ల ఎంతో ప్రేమాభిమానాలు కలిగి ఉంటారని తెలిపారు. అనంతరం పిల్లలు వివిధ వేషధాకరణలతో, నృత్యాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, కోఆర్డినేటర్ తిరుమలేష్, డీన్ సతీష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సరిత, రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**శ్రీ చైతన్య బాలికల పాఠశాలలో :** నగరంలో శ్రీ చైతన్య బాలికల పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజిఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ. ..నేటి బాలలే రేపటి పౌరులు అని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, డీన్ సత్యనారాయణ, కో డీన్ చంద్ర మోహన్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

**ఆర్టీసీ బస్టాండ్ బ్రాంచ్ పాఠశాలలో :** నగరంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజిఎం సుబ్బారెడ్డి హాజరై పాఠశాలలో జరిగిన సాంస్కృతిక నృత్యాలను, పిల్లల వేషధారణంను చూసి ఆనందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పర్వీన్, డీన్ చంద్రమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నేటి బాలలే రేపటి పౌరులు :** నగరంలో కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం పండుగ వాతావరణంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజిఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబుస్సుమ్, హై స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ, డీన్లు రిషిబాల అప్పలనాయుడు, ఏవో గోపాల్, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీరజ భారతి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ కరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మాంటిస్సోరి పాఠశాలలో :** నగరంలో సంగమేష్ నగర్, గుత్తి రోడ్డులోని మాంటిస్సోరి పాఠశాలల్లో సోమవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ప్రాంగణాలలో రంగు రంగుల బూరలు, పూలమాలలచే ఆలంకరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు ఎస్.హరిప్రసాద్ హాజరై పండిట్ జవహర్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి మాధవి, ప్రిన్సిపాల్స్ కె.పద్మావతి, ఏ.రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**.సెయింట్ ఆన్స్ స్కూల్లో :** నగరంలో కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సిస్టర్ అనీలా, సిస్టర్ మేరీపాల్, సిస్టర్ శ్రావణి కలిసి మొదటి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తర్వాత వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు శ్రీవాల్మీకి మహర్షి

## - దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి -విగ్రహప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రొ॥రాజేష్



వాల్మీకి మహర్షికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త

ప్రపంచ మానవాళికి నైతిక విలువలు నేర్పిన ఆదికవి, రామాయణ సృష్టి కర్త వాల్మీకి మహర్షి ఆదర్శ ప్రాయుడని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని నారేపల్లి గ్రామంలో వాల్మీకి సోదరుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీదర్‌రెడ్డి, కనగానపల్లికి చెందని ప్రొ॥ రాజేష్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా గ్రామంలోని వాల్మీకులు, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి, రాజేష్‌లను బాణాసంచాలు పేలుస్తూ, డప్పు వాయిద్యాల నడుమ మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న వాల్మీకులు గ్రామస్తులు మరియు వాల్మీకులంతా కలసి ఐకమత్యంతో ఏకతాటిపై నిలిచి మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేసుకున్నందుకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వాల్మీకుల పట్ల చిత్తశుద్ధితో ఉంచి వారికి సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తున్నారని పేర్కొన్నారు. దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో శాశ్వితమైన పనులను చేపడుతున్నా మన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చొరవ పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు కావడంతో పాటు నాలుగువరుసలు, 6 వరుసల రహదారులు రావడంతో జిల్లాను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నా మన్నారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా రావడంతో పుట్టపర్తి నియోజక వర్గంలోని జిల్లా ప్రకటనతో హంద్రీనివా జలాలతో చెరు వుల ను నింపి రైతులకు సమృద్ధిగా సాగునీ టిని అందిస్తున్నామన్నారు. జి ల్లా ప్రకటనతో పుట్టపర్తి, కొత్త చెరువు, బుక్కపట్నం మండలా ల్లోని భూములకు 3 లక్షలు పలి కేటువంటి భూమి 30 లక్షలకుపైగా పలు కుతోందన్నారు. ఇప్పటికేకే నారేపల్లి గ్రామం నుండి కనిశెట్టిపల్లి గ్రామం వరకు రహదారి ఏర్పాటు పనులకు త్వరలోనే శ్రీకారం చుడతామన్నారు. అలాగే నారేపల్లి నుండి కదిరప్ప పల్లీమీదుగా బండమీద పల్లి వరకు రహదారి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఊరావుల ప్రకాష్, ఇందిరమ్మ, కేశవరెడ్డి, కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, లాయర్ చంద్రశేఖర్ రెడ్డి, పుట్టపర్తి మాజీ కన్వీనర్ గంగాద్రి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, కేశాపురం సింగిల్ విండో ప్రసిడెంట్ రఘునాథ్‌రెడ్డి, తలమర్ల రెడ్డప్పరెడ్డి, వైస్ ఎంపిపి గంగరాజు, దాల్‌మిల్ సూరీ, అంగడి సత్తి, వాల్మీకి శంకర్, పేయింటర్ కేశవ్, సొసైటీ చెన్నయ్య, కదిరప్ప పల్లి నారాయణ స్వామి, వెంకటరాముడు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మా అధినేత చంద్రబాబునాయుడుని విమర్శించే అర్హత వైసిపి వారికి లేదు

## - జీవానందరెడ్డిని చూస్తే ఎ ందుకు అంత ఉలుకు - జీవానందరెడ్డిని విమర్శిస్తే ఎంతటికైనా సిద్ధం.. - తెలుగు యువత జిల్లాప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు



వేణుగోపాల్ నాయుడు

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 14 ప్రభాతవార్త

.ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబునాయుడు అడుగు జాడల్లో జీవానందరెడ్డి నడుస్తుటే అది జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని తెలుగు యువత జిల్లాప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు హెచ్చరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా అధినేత చంద్రబాబునాయుడుని విమర్శించే అర్హత ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి లేదని ధ్వజమెత్తారు. మూడు నాలుగురోజుల కిందట గజరాంపల్లి టైలరింగ్ శిక్షణ కేంద్రంలో రాజకీయ కుళ్ల కుతంత్రాలతోశిక్షణ కేంద్రానికి నిప్పు పెట్టి పూర్తిగా దగ్ధం చేశారన్నారు. వీటిని ఎద్దేవా చేస్తూ స్థానిక ఎమ్మెల్యే మాట్లాడటంచాలా విడ్డూరంగా ఉందన్నారు. పదిమందికి అన్నం పెడుతూ అన్న క్యాంటీన్, మహిళలకు ఉచితంగాకుట్టు శిక్షణ ఏర్పాటు చేసి వారికి స్టే ఫండ్ ఇస్తున్న మహిళలకు అన్నలా తోడు ఉంటు కొన్ని వేల కుటుంఆలకు ఆర్థిక సహాయాలు చేస్తూ విద్య, వైద్యం నిరంతరం ఆర్థిక సహాయాలు అందిస్తూ ఇవి చూసి ఓర్వలేక జీవానందరెడ్డిని విమర్శించడం తగదన్నారు. మీరు మాత్రం చేసేది గోరంత చెప్పేది కొండంత ఇది ఎమ్మెల్యే పరిస్థితి. గడపగడపకి మన ప్రభుత్వం అని ఎక్కడో నాలుగు ఇళ్లు తిరిగి అంతా చేశాం అంతా బాగుంది అంటే కాదు అభివృద్ధికి నోచుకోని ఊళ్లో, పట్టణాలు ఉన్నాయి వస్తేచూపిస్తామని అన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం

## - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

గోరంట్ల, నవంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందచేయడమే జగనన్న లక్ష్యమని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. సోమవారం మేజర్ పంచాయతీ 1వవార్డు చౌడేశ్వరికాలనీలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజలు, మహిళలు ఆయనకు అపూర్వ ఘనస్వాగతం పలికారు. నేటి బాలలే రేపటి పౌరులని చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి నవరత్నాలు వివరిస్తూ లబ్ది పొందని వారికి ఎందుకు రాలేదని అడుగుతూ అక్కడి అధికారుల సమక్షంలో పరిష్కారం చూపుతూ ముందుకు సాగారు. నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, ఎంపిపి ప్రమీల, జెడ్‌పి కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ బాష, మార్కె ట్‌యా ర్డుచైర్మన్ బూదిలి వేణుగోపాల్‌రెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ ఫక్రుద్ధిన్, సింగి ల్‌విండో అధ్య క్షులు రఘురామిరెడ్డి, వైస్ ఎంపిపి రామలక్ష్మమ్మ, ఉప సర్పంచు రాజారెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు నంసింహారెడ్డి (సమర), చిన్న పఒడ్డి, ఎంపిటిసిలు, సర్పం చులు రామాంజినేయులు, ప్రభాకర్‌రావు, అశ్వర్థరెడ్డి, గంగప్ప, వాసుదేవ నాయక్, గంగాధర్, కార్యదర్శి సతీష్‌కుమార్, ఆర్ఐ శ్రీకాంత్, విఆర్ఓ అనిల్, చిట్టా తులసికుమార్, కొట్లో రంగారెడ్డి, అతావుల్లా, ఇదయతుల్లా, సోమశే ఖ ర్, వీరనారాయణరెడ్డి, గోవిందరెడ్డి, డీలర్లు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శివునికి అభిషేకాలు



శివున్ని అలంకరించిన దృశ్యం



నదిలో దీపాలు వదులుతున్న మహిళలు

యల్లనూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శివాలయంలో కార్తీకమాసం మూడవ సోమవారం పురస్కరించుకుని శివునికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కోటవీధిలోని శివాలయంతో పాటు పాతపేట బసవేశ్వర స్వామి దేవాలయంలో బసవేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు గావించారు. ఆయా ఆలయాల్లో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పాతపేటలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవి ధంగా శనగల వంశీయుల తోట వద్ద వన భోజనాలు చేశారు. సాయంత్రం మహిళలు చిత్రావతి నదిలో గౌరమ్మను వదిలి కార్తీకదీపాలు వదిలారు.

# ఓటిఎస్ పత్రం లబ్దిదారులకు వరం

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



ఓటిఎస్ పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ,

నవంబర్ 14 ప్రభాతవార్త

ఓటిఎస్ పత్రం లబ్దిదారులకు వరం లాంటిదని అర్బన్ ఎమె మ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజ కవర్గపరిధిలోని నవోదయ కాలనీకి చెందిన పలువురు లబ్ది దారులకు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డితో కలిసి అనం తపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లా డుతూ.. ఓటిఎస్ పత్రం ద్వారా గృహాలపై లబ్దిదారులకు అన్ని హక్కులు చేకూరుతాయన్నారు. గతంలో కేవలం అందులో నివశించేందుకు మాత్రమే హక్కులు ఉండేవని, బ్యాంకు రుణం పొందేందుకు, అమ్ముకునే సౌలభ్యం ఉండేదికాదన్నారు. ము ఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లబ్దిదారులకు ఇళ్లపై హక్కులు కల్పి ంచాలన్న భావనతో ఓటిఎస్ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. కార్యక్ర మంలో స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజి నేయులు, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరే షన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, కార్పోరేటర్ రహంతుల్లా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడిసిసి ద్వారా రూ.15లక్షల వరకు వాహన సౌకర్యం

## - ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత



పోస్టర్లు విడుదల చేస్తున్న ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

అనంతపురం సిటీ,

నవంబర్ 14 ప్రభాతవార్త

ఏడిసిసి బ్యాంకు ద్వారా వాహన రుణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసు కొస్తున్న ట్లు ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత పేర్కొన్నారు. 69వ అఖి ల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని ఏడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాల యంపై జెండాను ఎగుర వేసి కార్యక్రమాన్ని చైర్మన్ లిఖిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకార రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రైతులకు సకాలంలో వివిధ రకాలైన రాయితీలను సహకార సంఘాల ద్వారా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాల ప్రాంగణంలో అక్రమ నిర్మాణం ఆపండి

## - కలెక్టర్‌ను కోరిన బిజెపి నేతలు



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న బిజెపి నేతలు

అనంతపురం సిటీ, నవంబర్ 14 ప్రభాతవార్త

.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో అక్రమంగాకడుతున్న దర్గా నిర్మాణాన్ని తొలగించాలని, బిజెపి జిల్లాప్ర ధాన కార్యదర్శి తోట సూర్య డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని స్పందన కార్యక్రమంలోకలిసి ఆయన వినతి పత్రం సమర్పించారు. ఒక పార్టీ మద్దతుతో కళాశాల ప్రాంగణంలో దర్గాతో మొదలై మసీదు నిర్మాణం చేపడుతారన్న సమా చారం ఉందని, వెంటనే వాటి నిర్మాణాలను ఆపాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుం టామని కలెక్టర్ పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బిజెపి లీగల్ సెల్ నాయకులు పూజారి గోపాలరావు, నాగార్జున గుప్తా, ఆదినారాయణ, శ్రీకాంత్‌తోపాటు ఆ పార్టీ అనుబంధ సంఘాల నేతలు చంద్రకళ, రంజిత్, కేశవ నాయక్, అంజిబాబు, విశాలరెడ్డి, రాజేష్, వినిత్, ధనుష్, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

# హరహర మహాదేవా..



శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి ని పంచముఖ కవచంతో అలకంరించిన దృశ్యం



శ్రీరాజ రాజేశ్వరి అమ్మ వారిని అలంకరించిన దృశ్యం



శివపార్వ తులకు అంబులం పూజ నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని శివాలయాలు సోమవారం హరహర మహాదేవా నామస్మరణతో మిన్నంటాయి. కార్తీకమాసం మూడవ సోమవారం పురస్కరించుకుని పట్టణ సమీపంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తలస్నానాలు చేసి ఆలయానికి చేరుకుని ఆలయం ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించారు. మహిళలు వెలిగించిన దీపాలతో ఆలయం మొత్తం దీపకాంతులతో వెలిగిపోయింది. ఉదయం స్వామి వారికి అర్చకులు మహేష్ శర్మ, రవి శర్మ, గంగాధర్‌శర్మ, చక్రిస్వాములు అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు అంబులం పూజ నిర్వహించారు. శ్రీరాజ రాజే శ్వరి దేవి అమ్మవారికి అర్చకులు శంకర య్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందు స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అర్చకులు ఆలయ ఆవరణలో పలువురి చేత శ్రీకేదారనోములను భక్తిశ్రద్ధలతో చేయించారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఆలయ కమిటీ చైర్మన్ పివిఎస్ ఆంజనే యులు, సభ్యులు రమేష్, అంబటి రాఘవేం ద్రారెడ్డి, హరిప్రసాద్‌లు ఏర్పాట్లు పర్యవే క్షించారు. అలాగే పోలీసులు ఎలాంటి సంఘటనలు చోటు చేసు కోకుండా బందోబస్తు నిర్వహించారు. హాజరైన భక్తులకు కమిటీ వారు ప్రసాదాలను వితరణ చేశారు.

# భక్తులతో పోటెత్తిన ఆలూరుకోన



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోన సోమవారం భక్తులతో పోటెత్తింది. కార్తీకమాసం మూడవ సోమవారం కావడంతో పెద్దఎత్తున భక్తులు కోనకు వెళ్లి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో కోన పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయి బాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు ఉదయమే తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామి వారి ని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం ఆలయ ఆవరణలో కార్తీ క దీపాలు వెలిగించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ ఇఒ నరసయ్య, సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం తదితరులు పాల్గొన్నారు.

# కిడ్స్‌కేవ్ ప్లే స్కూల్‌లో బాలల దినోత్సవం



మాట్లాడుతున్న తహశీల్దార్ మునివేలు



బహుమతి అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్,

నవంబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని కిడ్స్ కేవ్ ఇంటర్‌నేషనల్ ప్రీ అండ్ ప్లే స్కూల్‌లో సోమవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ ముని వేలు, ఎంఇఒ నాగరాజు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బాలల యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తూ పిల్లలు సమాజానికి దేవుళ్లతో పోల్చారు. చిన్నారుల ముద్దు ముద్దు మాటలకు తహశీల్దార్, ఎంఇఒలు ముగ్దులయ్యారు. కిడ్స్ కేవ్ యాజమాన్యం మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలు దేవళ్లతో సమానమని తల్లి, తండ్రి, గురువు ఎలా చెబితే అలా పిల్లలు ప్రవ రిస్తారని అందుకే పిల్లల ముందు చాలా జాగ్రత్తగా మనం ప్రవర్తించాలని హితవు పలికారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సోముల అనితరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


# హిందూపురం పురపాలక సంఘం, హిందూపురం

ఆర్.ఓ.సి.నెం300/2013/ఎ1, | తేది : 10-11-2020

హిందూపురం పురపాలక సంఘ పరిధిలోని ఈ క్రింద కనబరచిన గుత్తలు వాటికి ఎదురుగా తెలుపబడిన కాలమునకు గుత్తలు వసూలు చేసుకొను హక్కులను పురపాలక పరిధి కార్యాలయ ఆవరణము నందు కమిషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని తేది: 18-11-2022 ఉదయము 11.00 గంటలకు బహిరంగ వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచిన వారు కాలమ్ నెం.4 సూచించిన ధరావత్తు చెల్లించి, హిందూపురము మున్సిపల్ కమిషనర్ గారిచే గాని హిందూపురము మండల అధికారిచే గాని కొత్తగా జారీ చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికేటుతో పాటు సబ్ రిజిస్టారు వారి కార్యాలయము నందు జారీ చేయబడిన ఎన్‌కంబర్సుమెంటు (EC) సర్టిఫికేటు జతపరచవలెయును. నెం.30, ది. 01-11-2022 లీజు గెజిట్ నోటిఫికేషన్‌లోని షరతులను లోబడి వేలములో పాల్గొనువారు వేలము పాట ముందు రోజున అనగా సాయంత్రము 5.00 గంటల లోపుల డిపాజిట్ మొత్తము రూ.1,00000/- లను డిమాండ్ డ్రాఫ్ట్ / లేదా మునిసిపల్ ఖజాన నందు చెల్లించి రసీదును సమర్పించిన వారు మాత్రమే వేలంలో పాల్గొనవచ్చును.

## పని వివరములు

| వరుస నెం. | గుత్త వివరములు | గుత్త కాల వ్యవధి | వేలములో పాల్గొనులకు ముందుగా చెల్లించవలసిన నగదు డిపాజిల్ మొత్తము రూపాయలు | వేలములో పాల్గొనులకు ముందుగా హాజరు పరచవలసిన సాల్వెన్సీ సర్టిఫికెట్ మొత్తము రూపాయలు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1. | మునిసిపల్ న్యూ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ ముందు భాగమున ఉన్నటువంటి రోడ్ మార్జిన్ అనగా భవనమునకు తూర్పు వైపు వేపచెట్టు నుండి గాంధీ చౌక్ వరకు మరియు మార్కెట్టుకు భవనమునకు పడమర వైపు వరకు ఉన్నటువంటి ఖాళీ స్థలమును టు వీలర్ వాహనములకు ఫీజు వసూలు చేయు హక్కు | 01-12-2022 నుండి 31-11-2023 వరకు | 1,00,000/- | 3,00,000/- |

## షరతులు

1. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన పాటదారులు సాల్వేన్సీ సర్టిఫికేటును దాఖలు పరచవలెను.
2. సాల్వేన్సీ సర్టిఫికేటును దాఖలు పరచిన వారు పైన తెలిపిన ధరావత్తు మొత్తము అనగా 1,00000 (అక్షరాల లక్ష రూపాయలు) డిపాజిట్టుగా మునిసిపల్ ఖజానాకు చెల్లించి బహిరంగ వేలము నందు పాల్గొనవలెను.
3. వేలంలో పాల్గొనదలచిన వారు వారికి సంబంధించిన ఇంటి పన్నులు మరియు నీటి పన్నులు మరియు ఇతర ఏ విధమైన బకాయిలు 2022-2023 సం॥నకు 2వ అర్థ సంవత్సరము వరకు చెల్లించిన పన్ను రశీదులు, ఆధార్ కార్డు జతపరచవలయును.
4. వేలంలో పాల్గొనదలచిన వారు సాల్వేన్సీ సర్టిఫికేట్ మరియు డిపాజిట్టు మొత్తమును వేలం పాటకు ముందు రోజు మునిసిపల్ ఆఫీసులో సమర్పించి టోకను తీసుకొనవలెను.
5. సాల్వేన్సీ సర్టిఫికేట్ సమర్పించి వేలం నందు పాల్గొను వారికి మినహా ఇతరులు పాల్గొనుటకు అనుమతి ఇవ్వబడదు.
6. వేలం పాటను దక్కించుకొన్న హక్కుదారుడు వేలం పాట మొత్తము వేలం రోజు చెల్లించవలెను. మిగిలిన మొత్తము 07 రోజులలోపు చెల్లించవలెను. అట్లు చెల్లించని యెడల డిపాజిట్టు మొత్తము పురపాలక సంఘ నిధులకు జమచేసుకొని తిరిగి వేలం పాట నిర్వహించబడును.
7. లీజుదారుడు గెజిట్ రేట్ల మేరకు సుంకము వసూలు చేయవలెను. అట్లు గాక ఎక్కువ రేట్లు వసూలు చేసిన యెడల లీజును రద్దు పరచి తిరిగి వేలం నిర్వహించబడును.
8. మార్కెట్ ఏరియాలో శుభ్రపరచుటకు నియమించిన స్వీపర్సు నెలసరి జీత భత్యములు గుత్తదారులే భరించవలెను మరియు నెలసరి కిస్తుతో సహాయ స్వీపర్సు జీత భత్యములు కలిపి పై లీజు షరతుల మేరకు చెల్లించవలెను. లేనిచో లీజు గెజిట్‌లోని నిబంధనల మేరకు చర్యలు తీసుకొనబడును.
9. వేలం పాటకు అదనంగా పాటదారుడు 18% జి.యస్.టి. మరియు 6.5% స్టాంప్ డూటి చెల్లించవలయును.

**ఇతర వివరములను ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.**

సం/- కమిషనరు, హిందూపురం పురపాలక సంఘం